క్లుప్తంగా

మానవత సేవా సంస్థకు వాహనం వితరణ



మానవతా సంస్థకు వితరణగా అందజేసిన వాహనం

చెన్నూరు : వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మ రాజేంద్రప్రసాద్‌రెడ్డి తన తల్లి గుమ్మ సుబ్బమ్మ జ్ఞాపకార్థం ప్రజల అవసరార్థం మానవత సేవా సంస్థకు మంగళవారం టాటా ఏసీ వాహనాన్ని ఉచితంగా ఇచ్చారని ఉప్పరపల్లె ఎంపీటీసీ ఎర్రసాని నిరంజన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చెన్నూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వాహనం ద్వారా మండలంలో ఎక్కడైనా బాడీ ఫ్రీజర్ అవసరమైనట్లయితే అక్కడికి తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందన్నారు. మానవత సేవా సంస్థ, మండల ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయం పంపిణీ



వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓలు

చెన్నూరు : స్థానిక అరుంధతినగర్‌లో నివాసముంటున్న కొత్తపల్లి చౌడమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, ఎంపీడీఓ సురేష్‌బాబు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డిలు మంగళవారం బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేశారు. మిగతా రూ.90 వేలును మృతురాలు నామిని పేరుపైన ఖాతాలో జమఅవుతుందన్నారు. సచివాలయ సంక్షేమ సహాయకులు చైతన్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి : మండలంలోని పాతసంగటిపల్లె గ్రామానికి చెందిన చిన్నపుల్లయ్యగారి నరసింహారెడ్డి సోమవారం గుండె పోటుతో మరణించాడు. మృతుని కుటుంబ సభ్యులకు మంగళవారం పాతసంగటిపల్లె డీడీఓ లక్ష్మీపతి, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్‌లు తక్షణ సాయం వైఎస్సార్ బీమా కింద మృతురాలి తల్లి సుబ్బలక్షుమ్మకు రూ.10వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ అమర్‌నాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

పులివెందుల టౌన్ : పట్టణంలోని రోటరీపురంలో నివాసముంటున్న రసూల్ అనే కార్మికుడికి పక్షవాతం వచ్చి సోమవారం సాయంత్రం 6 గంటలకు చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం మంగళవారం మృతుడి ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి దహన సంస్కారాలకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు చలపతి, ఉపాధ్యక్షుడు నారాయణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యా బిర్లా కంపెనీ సందర్శన



ఆదిత్యా బిర్లా కంపెనీలో ప్రొడక్షన్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల రూరల్ : పులివెందులలోని ఏపీ కార్ల్‌లో ఉన్న ఆదిత్యా బిర్లా కంపెనీలో ప్రొడక్షన్‌ను మంగళవారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సందర్శించారు. ఆదిత్య బిర్లా కంపెనీలో తయారైన దుస్తులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆదిత్యా బిర్లా కంపెనీలో నాణ్యమైన దుస్తులను తయారవ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజేష్ నాయుడు, ఆదిత్యా బిర్లా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సమస్యలను పరిష్కరించాలి

పులివెందుల రూరల్ : ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బాలరాజు, దస్తగిరి, ప్రధాన కార్యదర్శి శ్రీహరిరావు, జిల్లా అధ్యక్షుడు అల్తాఫ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో ఏపీ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమ సమగ్ర సర్వే యాత్ర–2లో భాగంగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లతో సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు.

రాష్ట్ర కార్మిక శాఖ ద్వారా భవన నిర్మాణ అదర్ కన్‌స్ట్రక్షన్స్ సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు సంక్షేమ పథకాలు గత మూడేళ్లుగా నిలిపివేశారన్నారు. సంక్షేమ బోర్డులో గుర్తింపు పొందిన కార్మికులకు సంక్షేమ పథకాలను మళ్లీ అందించాలన్నారు. తదితర ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారం

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని లేటపల్లెలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అప్పటికప్పుడే పరిష్కరించారు. రేషన్ కార్డు, సీసీ రోడ్లు, ఇంటి స్థలాలు, పక్కా గృహాలు, డ్రైనేజ్, విద్యుత్ స్తంభాలు, మంచినీటి పైప్‌లైన్ తదితరవి కావాలని ప్రజల నుంచి వినతులు అందటంతో వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏ కుటుంబానికి ఎంత మేరకు లబ్ధిచేకూరిందో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్లలేదన్నారు. కానీ జగనన్న సీఎం అయ్యాక నిత్యం ప్రజల్లోనే ప్రజాప్రతినిధులు, అధికారులు ఉండేలా ఏ పార్టీ నిర్వహించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజల మధ్య తిరిగిన సందర్భాలు లేవన్నారు. అంతకుమునుపు వైఎస్సార్ రాష్ట్ర నాయకుడు వల్లూరు వంశీనాథ్‌రెడ్డి (వీవీఆర్) ఘన స్వాగతం పులుకుతూ క్రేన్ సాయంతో గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, దేవిరెడ్డి ఆదిత్యారెడ్డి, స్థానిక నాయకులు మల్లికార్జునరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, హిదాయత్, కొండారెడ్డి, గండి భాస్కర్, నిఖిల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, విజయేంద్రారెడ్డి, పుత్తా మధు, రమణ, మర్రి సుబ్బన్న, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జీవన విధానానికి ఆయుర్వేదం శ్రేష్టం



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు

వేంపల్లె : జీవన విధానానికి ఆయుర్వేదం ఎంతో శ్రేష్టమైందని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కేరళ వారి ప్రేరణతో ఆయుర్వేద వైద్యం మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ నవీకరణ జరుగుతూ మానవ జీవితంలో విధానంలో అనేక మార్పులు సంభవిస్తున్నప్పుడు అవి మానవ ఆరోగ్యం మీద ఎంతో దుష్ప్రభావం చూపిస్తున్న ఈ తరుణంలో ఆరోగ్య భద్రతకు రోగ నిరోధక శక్తిని పెంపొందించుటకు ఆయుర్వేద వైద్యం చాలా ఉపయోగకరమన్నారు. అనంతరం డాక్టర్ రాజు, డాక్టర్ విశ్వనాథ్‌లు ఆయుర్వేద ఔషధాలు విభిన్న వ్యాధుల నివారణకు ఎలా ఉపయోగపడతాయో క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుళరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక నిర్వహణపై శిక్షణ

సింహాద్రిపురం : స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం గ్రామ సమాఖ్య వీఓఏలకు గ్రామ సంఘాల బలోపేతం, ఆర్థిక నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఏపీ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ సంస్థలలో సొంత నిధులు పెంచుకోవడం ద్వారా రుణాలు సభ్యుల అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుని అందరికి జీవనోపాధులు ఏర్పాటు చేసి సీఐఎఫ్ నిధులు వాడుకోవాలన్నారు. గ్రామ, మండల సమాఖ్య స్థాయిలలో 30 శాతం మించకుండా ఖర్చులు చేయాలన్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

జమ్మలమడుగు : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఎల్‌ఓలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను గుర్తించి వారికి ఓటు హక్కును కల్పించాలన్నారు. అలాగే ఓటర్ల వివరాలతోపాటు మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, నూతన ఓటర్లు ఎవరైనా ఉన్నారో వారిని గుర్తిస్తే తమకు వారి వివరాలను తెలపాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన సమాచారం మేరకు తాము కూడ క్షేత్రస్థాయిలో వెళ్లి మరణించిన వారిని, ఇతర ప్రాంతాలలో ఉన్న వారిని గుర్తించి తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ షఫి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటు నమోదు చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేశులు

పులివెందుల టౌన్ : బీఎల్‌ఓలు ఓటు నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేయాలని ఆర్డీఓ వెంకటేశులు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటు నమోదులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తెలపాలని, రాజకీయ పార్టీ నాయకులు బీఎల్‌ఓలకు బీఎల్‌ఏలను అనుసంధానం చేసి ఎక్కడ ఎలాంటి సమమస్య లేకుండా చూడాలన్నారు. నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందని.. బీఎల్‌ఓలు ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను చూడాలన్నారు. అడ్రస్‌లు మారిన వివరాలు, చనిపోయిన వారి వివరాలను సేకరించి వాటిని సరిచేయాలన్నారు. అందుకు సంబంధించి ఓటరు నమోదును ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. వీటిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తీసుకరావాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవ కృష్ణారెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో మండల అభివృద్ధి

చక్రాయపేట : ప్రజా ప్రతినిధులందరం సమష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించు కుందామని ఎంపీపీ మాధవీ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సభాభవణంలో ఆమె మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ పాడి పశువులకు ప్రాధానత ఇస్తున్నామని అయితే పశువుల కోసం షెడ్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే వర్షాకాలం వస్తున్నందున ముందు జాగ్రత్తగా వాగులు వంకలు ముళ్ల పొదలతో నిండుకొన్నాయని వాటిని తొలగించాలన్నారు. మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి బోడుగుండుపల్లెకు, కుప్పం ఎంపీటీసీ నౌషాద్ బురుజుపల్లెలకు నీళ్లు కావాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్‌లు, వైరులు త్వరగా ఇచ్చేలా చూడాలని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివారెడ్డి, డీటి రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు గఫూర్, ఎంపీటీసీలు మోహన్‌రెడ్డి, శాంతమ్మ, లీలావతి, నారమ్మ, కో ఆప్షన్ సభ్యుడు గౌస్ లాదం, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, హర్షాద్, లక్షుమయ్య, రమణమ్మ, హరిశేఖర్‌నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

శరవేగంగా మెడికల్ కళాశాల నిర్మాణ పనులు



పులివెందులలో వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలు

పులివెందుల రూరల్ : పట్టణ శివార్లలోని కె.వెలమవారిపల్లె సమీపంలో నిర్మిస్తున్న వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాంత ప్రజల ఆశయ సాధనలో భాగంగా మెడికల్ కళాశాలను నిర్మిస్తున్నారు. సుమారు రూ.500 కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. మరో ఆరు నెలల్లో మెడికల్ కళాశాల భవనాల సముదాయం పూర్తవుతాయి. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే ఉన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయితే ఆసుపత్రితో పాటు కళాశాల కూడా ప్రారంభమవుతుంది. ఈ ప్రాంత ప్రజల కల నెరవేరినట్లు అవుతుంది. 100 సీట్లతో ఎక్కడాలేని విధగా పులివెందులలో వైఎస్సార్ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ డిసెంబర్ నాటికి మెయిన్ బ్లాక్‌ను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న ధ్యేయం



పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని చక్రాయపేట మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కుమార్లకాల్వ దళితవాడ, యార్లవాండ్లపల్లెలోని ప్రాథమిక పాఠశాల, చక్రాయపేట జడ్పీట హైస్కూల్‌లోని నూతన అదనపు గదులతో పాటు చక్రాయపేట మార్కెట్ కాంప్లెక్స్‌లను ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డిలతో కలసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నాడని ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎంపీ అవినాష్‌రెడ్డి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు, మెనూ తదితరాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, హర్షాద్, ఎంపీటీసీలు నారమ్మ, లీలావతి, ఎస్‌ఎంసీ వెంకటసుబ్బారెడ్డి, పార్టీ నేతలు మౌలా, గంగి రెడ్డి, మునిరత్నంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసులు, బాబు, గౌస్ లాదం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

వేంపల్లె : స్థానిక మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు మంగళవారం పట్టణంలోని తిరుమల థియేటర్ యజమాని ఎన్‌పీఆర్ నాగరాజు మనుమరాలు యశస్వి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

లింగాల : మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు కసనూరు గ్రామానికి చెందిన కటిక రామచంద్రారెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకుని కటిక రెడ్డి బ్రదర్స్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పంచాయతీ వార్డు ఎన్నికలకు నోటిఫికేషన్

లింగాల : మండలంలోని పెద్దకుడాల గ్రామంలో మూడవ వార్డుకు సంబంధించి గత ఎన్నికలు నిర్వహించలేదు. ఎస్సీ జనరల్‌కు కేటాయించిన ఈ వార్డులో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల స్క్రూటినీ, 12న నామినేషన్ల తిరస్కరణ, నామినేషన్లపై ఆర్డీఓకు అప్పీల్, 13న అప్పీల్ అథారిటీ ద్వారా అప్పీల్స్ పరిష్కారం, 14న నామినేషన్ల ఉపసంహరణ, అదేరోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తామన్నారు. అవసరం ఉన్నచోట 19వ తేదీన ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని.. అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన నిర్వహిస్తామన్నారు.

వల్లూరు..

వల్లూరు : మండలంలోని ఖాళీగా వున్న రెండు వార్డు స్థానాల ఎన్నికకు గానూ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎంపీడీవో జుబేద ఒక ప్రకటనలో తెలిపారు. దిగువపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని 10 వార్డు మెంబర్, అంబవరంలోని 6వ వార్డు మెంబర్ మృతి చెందటంతో ఆ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. దిగువపల్లె 10 వార్డు బీసీ మహిళకు, అంబవరంలోని 6 వ వార్డు ఓసీ మహిళలకు కేటాయించబడిందని తెలిపారు. కాగా నామినేషన్ల మొదటి రోజైన మంగళవారం ఈ రెండు స్థానాలకు ఏ ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని ఆమె తెలిపారు.

కమలాపురం..

కమలాపురం : రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండలంలో ఖాళీగా ఉన్న రెండు వార్డు సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ శేషా చలపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చదిపిరాళ్ల 1వ వార్డు సభ్యుడు రాజీనామా చేయడంతో పాటు సంబటూరులో 4వ వార్డు సభ్యుడు మృతి చెందినందు వలన ఈ ఎన్నిక అనివార్యమైందన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉండి ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 8 నుంచి 10 వతేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, 11న స్క్రూటనీ, 12న అప్పీల్, 13న అప్పీల్ అథారిటి ద్వారా అప్పీల్స్ పరిష్కారం, 14న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది అన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా 14న మధ్యాహ్నం 3గంటల తర్వాత ప్రకటిస్తామని, 19న మధ్యాహ్నం 1గంట వరకు అవసరం ఉన్న చోట పోలింగ్ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

చక్రాయపేట..

చక్రాయపేట : మండలంలోని పలు స్థానాల్లో ఖాళీగా ఉన్న వార్డు మెంబర్ల ఎన్నికలకు సంబంధించి ఈనెల 8 నుంచి 10 వరకు నామినేషన్‌లు స్వీకరిస్తామని ఎంపీడీవో శివారెడ్డి తెలిపారు. మండలంలోని చక్రాయపేట గ్రామ పంచాయతీలో 10వ వార్డు(జనరల్), 11వ వార్డు(బీసీ), సురభి పంచాయతీలో 11, 13 వార్డులకు(బీసీ), గడ్డంవారిపల్లె పంచాయతీలో 5వ వార్డు(జనరల్)లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈమేరకు నామినేషన్‌లను ఆయా రిజర్వేషన్‌ల ప్రకారం స్వీకరిస్తామని ఆయన తెలిపారు.

ముద్దనూరు..

ముద్దనూరు : మండలంలోని కొలవలి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవితో పాటు కొత్తపల్లె, యామవరం పంచాయతీలలోని వార్డు సభ్యుల ఎన్నిక ఈనెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి తెలిపారు. 8 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని, 19వ తేదీ ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలనుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. గత ఎన్నికల్లో కొలవలి సర్పంచ్‌గా ఎన్నికైన వరలక్ష్మి(బీజేపీ మద్దతుతో) అనారోగ్యంతో మృతి చెందటంతో ప్రస్తుతం ఎన్నిక నిర్వహిస్తున్నారు.

చెన్నూరు..

చెన్నూరు : మండలంలోని బయనపల్లెలో ఖాళీగా ఉన్న 9వ వార్డు ఎన్నికకు ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ గంగనపల్లె సురేష్‌బాబు మంగళవారం తన కార్యాలయంలో తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

డిజిటల్ ద్వారా నూతన విద్యాబోధన



డిజిటల్ ద్వారా జరుగుతున్న విద్యాబోధను పరిశీలిస్తున్న ఎంఈఓ శివప్రసాద్

ఎర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్ యాక్టివ్ ఫ్లాట్ ప్యానల్(ఐఎఫ్‌పి) ద్వారా జరుగుతున్న విద్యాబోధనను ఆయన పరిశీలించి మాట్లాడారు. నూతన ఆధునీకరణను ఉపయోగించి పాఠశాల విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు 17 ఐఎఫ్‌పిలు వచ్చాయన్నారు. ప్రతి విద్యార్థికి డిజిటల్ ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అలాగే కంప్యూటర్స్ కూడా విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయనన్నారు. వృత్తి విద్యా కోర్సులను ప్రభుత్వం ఎస్‌ఎస్‌ఏ ద్వారా ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ కోర్సులను, వాటికి సంబంధించిన వృత్తి విద్యా ఉపాధ్యాయులను నియమించిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పోస్టాఫీసు కార్యాలయ భవనం మార్పు

ముద్దనూరు : స్థానిక సబ్ పోస్టాఫీసు కార్యాలయ భవనాన్ని సబ్‌ట్రెజరీ సమీపం పుల్లారెడ్డి కాంప్లెక్స్‌లోని భవనంలోకి మార్చినట్లు సబ్‌పోస్టుమాస్టర్ సురేష్ తెలిపారు. మండల ప్రజలు దీనిని గమనించాలని ఆయన కోరారు.

నేడు రాయలసీమ పర్యాటకంపై ఉపన్యాసం

కడప కల్చరల్ : రాయలసీమ పర్యాటక ప్రదేశాలపై బుధవారం ఉదయం 9.30 గంటలకు సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఉపన్యాసం ఏర్పాటు చేశామని ఆ కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇందులో ప్రధాన వక్తగా వివేక్ లంకమల హాజరవుతారని, ఆయన లంకమల్లేశ్వర అభయారణ్యం విశేషాల గురించి ఉపన్యసిస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి వైవీయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ఆచార్య వైపీ వెంకట సుబ్బయ్య విశిష్ట అతిథిగా, జిల్లా పర్యాటకశాఖ అధికారి ఎస్.మల్లికార్జునరావు గౌరవ అతిథిగా పాల్గొంటారన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు.

డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

వల్లూరు : జాతీయ నులి పురుగుల నివారణా కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీన జరగనున్న డీ వార్మింగ్ డేను విజయవతం చేయాలని ఎంపీడీఓ జుబేద తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణా కార్యక్రమంపై ఆమె మండలంలోని వైద్య, విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. నులి పురుగుల నివారణా మాత్రల వలన పిల్లల ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చునన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను మండలంలోని 19 సంవత్సరాల లోపు వయసు వున్న పిల్లలు, కిషోర బాలలకు తప్పనిసరిగా వేయాలన్నారు. వైద్యాధికారి ఫణీంద్ర మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలతోపాటు ఇంటి వద్ద వున్న పిల్లలను సైతం గుర్తించి మాత్రను వేయడానికి కృషి చేయాలన్నారు. అనంతరం జాతీయ నులి పురుగుల నివారణా కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో – 2 విజయ్‌రెడ్డి, సీహెచ్‌వో వేణుగోపాల్, వైద్య, విద్యా శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న డీ వార్మింగ్ డేను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వైద్య సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. నులిపురుగుల నివారణకు ప్రభుత్వం ఉచితంగాఆల్బెండజోన్ మాత్రలను అందజేస్తుందని తప్పనిసరిగా వేయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, మండల విద్యాధికారి శివప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిల్లలకు అల్బెండజోల్ మాత్ర మిగించడంపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆధ్వర్యంలో వైద్యురాలు రేహాన సుల్తానా నిర్వహించారు. అనంతరం అల్బెండజోల్ కరతపత్రం విడుదల చేశారు. మండలంలోని విద్యార్థులకు 6882 మందికి మాత్రలు మిగించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఓబులేసు, రామయ్య ఎంపీడీఓ నాగప్రసాదు, అంగన్‌వాడీ సుపర్‌వైజర్ జ్యోతిలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం



ప్రజల సమస్యలను వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : మండలంలోని నిడుజివ్వి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తన కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. అనంతరం గ్రామస్తుల వివిధ సమస్యలను తెలుసుకుని ఆయన వాటిని పరిష్కరించారు.